క్లుప్తంగా

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

మంత్రి దాడిశెట్టి రాజా తనయుడు శంకర్ మల్లిక్



కేఎస్ కొత్తూరు ఎన్నికల ప్రచారం చేస్తున్న శంకర్ మల్లిక్

కోటనందూరు: అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా తనయుడు శంకర్‌మల్లిక్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని పాతకొట్టాం పంచాయతీ పరిధిలోని కేఎస్ కొత్తూరులో ఆదివారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ఇంటింటా పర్యటించారు. మహిళలు, వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. కుటుంబ పెద్దగా అన్ని వర్గాలకూ మంచి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తుని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న తన తండ్రి దాడిశెట్టి రాజాను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ లగుడు శ్రీనివాసు, లోవదేవస్థానం మాజీ చైర్మన్ బొంగు ఉమారావు, సర్పంచ్ పసగడుగుల వరహాలు, ఉపసర్పంచ్ బొంగు గోపాలకృష్ణ, ఎంపీటీసీ దొగ్గా రామకృష్ణ, పసగడుగుల గోపీ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నీ విజేత పేరవరం జట్టు

ఏలేశ్వరం: పట్టణంలో మూడు రోజుల పాటు నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసింది. టోర్నీ విజేతగా పేరవరం జట్టు నిలిచింది. స్థానిక కంబాలపాలెం కాలనీలో జైభీమ్ యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మెమోరియల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఫైనల్ మ్యాచ్‌లో ఏలేశ్వరం ఏ జట్టుపై పేరవరం జట్టు గెలిచి విజేతగా నిలిచింది. మూడు రోజుల పాటు జరిగిన పోటీల్లో ప్రథమస్థానం పేరవరం, ద్వితీయ స్థానం ఏలేశ్వరం ఏ టీమ్, తృతీయ స్థానంలో ధర్మవరం జట్లు నిలిచాయి. ఈ టోర్నీలో 24 జట్లు పాల్గొనగా పోటీలు రసవత్తరంగా సాగాయి. విజేతలకు మున్సిపల్ కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, కోనాల వెంకటరమణ, యండగండి నాగబాబు బహుమతులు అందజేశారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జైభీమ్ యూత్ సభ్యులు ఎద్దు సత్తిబాబు, గుమ్మాల రాంబాబు, నీలపల్లి రమణ, నీలపల్లి నాగు, పిల్లా రవి, కండెల్లి రాజు, దుండి శ్రీను, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

నేడు తొండంగిలో మంత్రి రాజా ఎన్నికల ప్రచారం

తొండంగి: రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ తుని ఎమ్మెల్యే అభ్యర్థి దాడిశెట్టి రాజా తొండంగిలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగం గంగబాబు ఆదివారం తెలిపారు. సాయంత్రం 4.30 గంటలకు వైఎస్సార్ సీపీ కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్‌తో కలిసి గ్రామంలో ఇంటింటా ప్రచారం చేస్తారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

జగ్గంపేట: గ్రామంలో అగ్నిమాపక వారోత్సవాలను సీఐ లక్ష్మణరావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు జరిగే విధానం, నివారణ చర్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారం రోజుల పాటు గ్రామాల్లో పలు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం వారోత్సవాల కరపత్రాలను ఆయన విడుదల చేశారు. తొలుత అంబేడ్కర్ జయంతి సందర్భంగా జగ్గంపేట అగ్నిమాపక కేంద్రంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

హిందూ శ్మశానవాటికకు కైలాస రథం అందజేత



కైలాస రథం తాళాలను సర్పంచ్ కుమార్ రాజాకు అందజేస్తున్న దాసరి నగేష్

అన్నవరం: స్థానిక పంపా రిజర్వాయర్ ఒడ్డున నిర్మిస్తున్న హిందూ శ్మశానవాటికకు రూ.6 లక్షల విలువ చేసే కైలాస రథన్ని స్థానిక ఆర్యవైశ్యసంఘం ఆదివారం అందజేసింది. గ్రామ సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్‌రాజాకు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దాసరి నగేష్, సంఘ నాయకులు దాసరి ప్రసాద్, జొన్నాడ రాజేష్, బోనగిరి శ్రీనివాస్, కె.సతీష్ తదితరులు కైలాస రథం తాళాలను అందజేశారు.



జగ్గంపేటలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న తోట రాంజీ, వైఎస్సార్ సీపీ నేతలు



ఇర్రిపాకలో అంబేడ్కర్ విగ్రహం వద్ద మహిళలకు కేక్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



కొత్తపాకలులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



జె.అన్నవరంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ అనంతబాబు



ఏలేశ్వరంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

స్ఫూర్తిప్రదాత అంబేడ్కర్



తునిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి దాడిశెట్టి రాజా



ప్రత్తిపాడు అంబేడ్కర్ వేడుకల్లో మాట్లాడుతున్న వరుపుల సుబ్బారావు



కిర్లంపూడిలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ముద్రగడ పద్మనాభం

- ఘనంగా రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకలు
- వాడవాడలా నివాళులర్పించిన నాయకులు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల్లో ఆదివారం ఘనంగా జరిగాయి. గ్రామాల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

తుని: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అడుగు జాడల్లో యువత పయనించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. తునిలో ఆదివారం అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి రాజా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారత ప్రతిష్టను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహానీయుడు అంబేడ్కర్‌ను ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆల్ ఇండియా అంబేడ్కర్ మిషన్ ఆధ్వర్యంలోనూ అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ చేశారు. వైఎస్సార్ నాయకులు ఏలూరి బాలు, రేలంగి రమణాగౌడ్ పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం: మండలంలోని లింగంపర్తి, పేరవరం గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. పార్టీ నాయకులు వరుపుల సూరిబాబు, అడపా పార్థసారథి తదితరులు పాల్గొన్నారు. ఏలేశ్వరం పాత బస్టాండ్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు సామంతుల సూర్యకుమార్, దోశికిషోర్, పైల విజయ్‌కుమార్, సుంకర రాంబాబు, వాగు బలరామ్ పాల్గొన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు దళిత నాయకుడు వసంతయోహాన్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని జె.అన్నవరంలో అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ అనంత ఉదయ్ భాస్కర్ పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రత్తిపాడు: స్థానిక అంబేడ్కర్ కళామందిర్ వద్ద అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్‌ను ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, సర్పంచ్ గుడాల విజయలక్ష్మి, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బెహరా దొరబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ తదితరులు పాల్గొన్నారు. స్థానిక జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్ పుల్లయ్య ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రత్తిపాడు జగ్జీవన్‌రామ్ యూత్ సభ్యులు మజ్జిగ పంపిణీ చేశారు.

అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయం

కిర్లంపూడి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయమని కాపు ఉద్యమ నేత, వైఎస్సార్ సీపీ నాయకుడు ముద్రగడ పద్మనాభం అన్నారు. మండలంలోని కిర్లంపూడి, చిల్లంగి ఎస్సీ కాలనీల్లో అంబేడ్కర్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ మహేంద్రాడ శ్రీలత, అంబేడ్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు. మండలంలోని వీరవరంలో అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం తనయుడు తోట రాంజీ పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ మండల ఇన్‌చార్జి తోట బాబ్జీ, సర్పంచ్ అంబటి బుజ్జమ్మ, తోట బాబులు, తోట చలం, తోట బాసు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

తుని రూరల్: మండలంలో ఎస్.అన్నవరం ఎస్సీపేటలో డీసీసీబీ డైరెక్టర్ పోలిశెట్టి సోమరాజు, వైస్ ఎంపీపీ చోడిశెట్టి సత్య నాగేశ్వరరావు, తుని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సకురు నాగేంద్ర నెహ్రూ, ఎస్సీ సెల్ జిల్లా కమిటీ సభ్యుడు గారా శ్రీనివాసరావు తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డి.పోలవరంలో జైభీమ్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు, బీఎస్పీ తుని నియోజకవర్గ అభ్యర్థి తంతటి కిరణ్ కుమార్ తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

గండేపల్లి: మండలంలోని మురారిలో అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ చలగళ్ల దొరబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ కుక్కల ఆనంద్, పలువురు నాయకులు పాల్గొన్నారు. తాళ్లూరులో అంబేడ్కర్ విగ్రహానికి జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు ఒబిణ్ని వీరబాబు, ఎంపీటీసీ చెల్లూరి రాంబాబు తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు.

తొండంగి: మండలంలోని కొత్తపాకలు గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకురాలు, దివంగత ఎంపీపీ అరుణ్‌కుమార్ సతీమణి అంగులూరి సుశీలారాణి పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. శృంగవృక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ తుని నియోజకవర్గ కన్వీనర్ తంతటి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జగ్గంపేట: మండలంలోని ఇర్రిపాకలో అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. జగ్గంపేటలో అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం, పార్టీ యువ నాయకుడు తోట రాంజీ, గ్రామ ఉప సర్పంచ్ బండారు రాజా తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు పెద్దాడ రాజబాబు, గఫూర్, జగాల్ తదితరులు పాల్గొన్నారు.

అన్నవరం: స్థానిక రావిచెట్టు సెంటర్, మాదిగపేటలో అంబేడ్కర్ విగ్రహాలకు దళిత సంఘాల నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నవరం ఎస్ఐ కిషోర్, గ్రామ సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్‌రాజా, ఉప సర్పంచ్ బొబ్బిలి వెంకన్నబాబు, ఎంపీటీసీ దడాల సతీష్, రాజాల చిట్టిబాబు, వీర్ల సూరిబాబు, కొండపల్లి అప్పారావు పాల్గొన్నారు.

గోకవరం: స్థానిక అరవపేటలో ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. నార్త్‌జోన్ డీఎస్పీ శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ దాసరి చినబాబు, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్‌రావు, వైఎస్సార్ సీపీ నాయకుడు సుంకర వీరబాబులు ముఖ్య అతిథుగా పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంఎస్పీ అధ్యక్షుడు గరబారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంజీవయ్యనగర్‌లో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్

రౌతులపూడి: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు అన్నారు. మండలంలోని బలరామపురంలోని జైభీమ్ యూత్, ఇండియా మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రౌతులపూడి మార్కెట్ సెంటర్లో అంబేడ్కర్ విగ్రహానికి డీసీసీబీ డైరెక్టర్ పులి మధు, స్థానిక ఎస్ఐ జి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు.

సంక్షేమాన్ని చూసి ఓటు వేయండి

- వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు
- దిగువశివాడలో ఎన్నికల ప్రచారం



దిగువ శివాడలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వరుపుల సుబ్బారావు

రౌతులపూడి: గత ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటు వేయాలని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు కోరారు. మండలంలోని దిగువశివాడ గ్రామంలో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అడుగడుగునా ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పేదలు, అక్కచెల్లమ్మల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. భవిష్యత్‌లో మరిన్ని పథకాలు పొందాలంటే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ప్రత్తిపాడు ఎమ్మెల్యేగా తనను, కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గొల్లు చినదివాణం, వైఎస్సార్ సీపీ నేత వాసిరెడ్డి జమీలు, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ వాసిరెడ్డి భాస్కరబాబు, పార్టీ మండల కన్వీనర్ పోలుపర్తి తాతాజీ, సర్పంచ్ కొరుప్రోలు దేవుడు, ఎంపీటీసీ సభ్యుడు సోమరౌతు నాని, పంచాడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మర్రివీడులో వరుపుల తనయుడి ప్రచారం

ఏలేశ్వరం: మండలంలోని మర్రివీడులో వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు తనయుడు రాజబాబు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకూ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బదిరెడ్డి గోవింద్, అడపా పార్థసారథి, పల్లెల బ్రహ్మాజీరావు, కస్తూరి అప్పలరాజు, లోగిస్ శేఖర్, సిరిపరపు రాజేష్ పాల్గొన్నారు.

జగన్ పాలనలో మహిళలకు లబ్ధి



పెద్దిపాలెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వరుపుల వెంకటలక్ష్మి

ప్రత్తిపాడు రూరల్/శంఖవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మహిళలకు అన్నివిధాలా లబ్ధి చేకూరిందని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు సతీమణి వెంకటలక్ష్మి అన్నారు. మండలంలోని పెద్దిపాలెంలో శుక్రవారం ఆమె పర్వత జానకీదేవితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మరిన్ని సంక్షేమ పథకాలు అమలు కావాలంటే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా వరుపుల సుబ్బారావును, ఎంపీగా చలమలశెట్టి సునీల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో విజయం ఖాయం

- వైఎస్సార్ సీపీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం



పార్టీలో చేరిక వారితో తోట నరసింహం, రాంజీ

కిర్లంపూడి: ప్రతిపక్ష పార్టీలు ఎన్నికుట్రలు చేసినా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం అన్నారు. మండలంలోని శృంగరాయునిపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు గంజి రమణ, గంజి రాంబాబు తన కుటుంబంతో సహా ఆదివారం వీరవరంలో తోట నరసింహం, తోట రాంజీ సమక్షంలో వైఎస్సార్ సీపీలోకి చేరారు. వీరికి తోట నరసింహం పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ మండల ఇన్‌చార్జి తోట బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం తనయుడు తోట రాంజీ
- సోమరాయణంపేటలో ఎన్నికల ప్రచారం



సోమరాయణంపేటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న తోట రాంజీ

కిర్లంపూడి/గండేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయని వైఎస్సార్ సీపీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం తనయుడు తోట రాంజీ అన్నారు. మండలంలోని సోమరాయణంపేటలో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల ఇన్‌చార్జి తోట బాబ్జీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించారు. తోట నరసింహం గ్రామానికి చేరుకుని స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థలతో ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రస్తుతం అన్నివర్గాలకూ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, అవి కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాపేటి శ్రీను, సరిసే సంతోష్, సరిసే కృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు పెనగంటి రాజేష్, మండల సచివాలయాల కన్వీనర్ జోకా శ్రీను పాల్గొన్నారు.

గండేపల్లిలో తోట వాణి ప్రచారం

పేదలకు మరింత మేలు జరగాలంటే వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించాలని వైఎస్సార్ సీపీ జగ్గంపేట అభ్యర్థి తోట నరసింహం సతీమణి వాణి, ఆమె కోడలు శ్రీనిధి కోరారు. గండేపల్లిలో ఆదివారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల ఎస్సీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ గుల్లా ఏడుకొండలు ఎంపీపీ చలగళ్ల దొరబాబు, పార్టీ మండల అధ్యక్షుడు మద్దిపట్ల రామకృష్ణ, జేసీఎస్ మండల కన్వీనర్ తాళ్లూరి మధు, గ్రామ సర్పంచ్ రుత్తల లలిత, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఒబిణ్ని వీరబాబు పాల్గొన్నారు.

ప్రజాదరణ చూసి ఓర్వలేకే హత్యాయత్నం



కత్తిపూడిలో నిరసన తెలుపుతున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

గోకవరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు హత్యాయత్నం చేయించాయని మండల వైఎస్సార్ సీపీ నాయకులు ఆరోపించారు. గోకవరంలో సొసైటీ చైర్మన్ దాసరి చినబాబు ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. విజయవాడలో శనివారం రాత్రి జగన్‌పై రాయితో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఐదేళ్ల పదవీ కాలంలో సీఎం జగన్ అనేక సంక్షేమ పథకాలను అన్ని వర్గాలకూ అందించారన్నారు. ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రికి వస్తున్న ప్రజాదరణను చూసి ప్రతిపక్షాల గుండెల్లో వణుకు పుడుతోందన్నారు. అందుకే ఈ దాడికి తెగబడ్డారన్నారు. ఈ హత్యాయత్నంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు సుంకర వీరబాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, టౌన్ కన్వీనర్ వీర్ల వెంకటేశ్వర్లు, గుబ్బాలమ్మ ఆలయ చైర్మన్ నరాలశెట్టి నర్సయ్య, తోలేటి రాంప్రసాద్, బోపాటి వీరచంద్రం పాల్గొన్నారు.

సీఎంపై హత్యాయత్నం పిరికిపంద చర్య

సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నం పిరికిపంద చర్య అని ఎస్సీ సెల్ జోనల్ ఇన్‌చార్జి గుల్లా ఏడుకొండలు అన్నారు. ప్రజల్లో జగన్‌కు వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక ప్రతిపక్షాలు భౌతికంగా దాడులు చేస్తున్నాయన్నారు. దాడిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

సీఎం జగన్‌పై హత్యాయత్నం అమానుషం

రౌతులపూడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రతిపక్షాలు హత్యాయత్నం చేయడం అమానుషమని మండల వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. గ్రామంలో పార్టీ నాయకుడు కేదరశెట్టి నాగేశ్వరరావు రైస్ మిల్ వద్ద ఆదివారం పార్టీ శ్రేణులు సమావేశం నిర్వహించారు. సీఎం జగన్‌పై జరిగిన దాడిని ఖండించారు. సీఎం జగన్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు దాడి చేశాయని ఆరోపించారు. దీనిపై విచారణ జరిపి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గొల్లు చినదివాణం, పార్టీ నేత వాసిరెడ్డి జమీలు, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ వాసిరెడ్డి భాస్కరబాబు, సర్పంచులు రాపర్తి రామకృష్ణ, సర్నం శ్రీనివాసు, పార్టీ మండల కన్వీనర్ తాతాజీ పాల్గొన్నారు.



గోకవరం సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

దోషులను కఠినంగా శిక్షించాలి

శంఖవరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వైఎస్సార్ సీపీ నాయకుడు వరుపుల సూరిబాబు కోరారు. ముఖ్యమంత్రిపై దాడికి నిరసనగా మండలంలోని కత్తిపూడి జాతీయ రహదారిపై వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకుడు గౌతు నాగు ఆధ్వర్యంలో ఆదివారం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్‌పై దాడి పిరికిపంద చర్య అన్నారు. సీఎం జగన్‌కు ప్రజల నుంచి వస్తున్న స్పందనకు చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు దాడి చేశాయని ఆరోపించారు. సర్పంచులు శెట్టిబత్తుల కుమార్‌రాజా, సకురు గుర్రాజు, ఎంపీటీసీలు చల్లా సత్యప్రసాద్, చొప్పా రాంబాబు, పార్టీ మండల కన్వీనర్ నరాల శ్రీను, పార్టీ నాయకులు గాబు కృష్ణ, గాబు గంగ, గౌతు అర్జుబాబు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సాయం

ప్రత్తిపాడు రూరల్: మండలంలోని పెద్దిపాలెంలో అగ్ని ప్రమాద బాధితులకు భారత చైతన్య యువజన పార్టీ (బీసీవై) రాష్ట్ర సమన్వయ సారథి డాక్టర్ దేవర అనూష యాదవ్ రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో పక్కుర్తి అచ్చిరాజు తాటాకిల్లు దగ్ధమైంది. ఈ ప్రమాదంలో సర్వం కోల్పోయిన అచ్చిరాజు కుటుంబాన్ని ఆదివారం అనూష పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆమె వెంట దేవర వెంకటరమణ, ఈగల తాతబాబు, గొర్ల వీరబాబు, దేవర రాంబాబు, బుద్దాల పెంటయ్య, మన్యాల రాజు తదితరులు ఉన్నారు.

పుస్తక రచయిత రాఘవరావుకు సన్మానం



జీవన తరంగణి పుస్తక రచయిత డాక్టర్ రాఘవరావును సత్కరిస్తున్న నరసింహారావు

తుని: పశుపోషక విజ్ఞానగని-జీవన తరంగణి పుస్తక రచయిత డాక్టర్ డాక్టర్ యెలిసేని రాఘవరావును శ్రీప్రకాష్ విద్యాసంస్థల్లో ఆదివారం బొవైన్ మిల్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ యాజమాన్యం ఘనంగా సత్కరించింది. శ్రీప్రకాష్ విద్యాసంస్థల ప్రాంగణంలో ఆదివారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రిటైర్డ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ మన్మోహన్‌సింగ్, ఇక్రిశాట్ సీనియర్ శాస్త్రవేత్త రవీంద్రరెడ్డి, స్టైల్ ప్రాజెక్టు అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ వై.సింహాచలం తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ యెలిసేని రాఘవరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా, పశువైద్యుడిగా, శాస్త్రవేత్త, పరిశోధకుడు, పశుపోషకుల అభివృద్ధి, పశుగణ క్షేత్రాల అభివృద్ధి కోసం కృషి చేయడం ఆనందంగా ఉందన్నారు. మూగజీవుల కోసం పని చేయడం సంతృప్తినిచ్చిందన్నారు. రైతులు పశు సంపద వృద్ధికి కృషి చేయాలని సూచించారు. బొవైన్ మిల్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్‌వీకే నరసింహారావు రాఘవరావును శాలువా, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో నాబార్డు రిటైర్డ్ సీజీఎం డి.మోహనయ్య, డాక్టర్ కె.నరేంద్రబాబు, పంకజ్ బదానా, రవీంద్రబాబు, చంద్రశేఖర్, ప్రసన్నకుమార్, సింహాచలం, రైతులు పాల్గొన్నారు.